


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 15-04-2023 సంపుటి : 04 సంచిక : 199 పేజీలు : 4 వెల : రూ 3-00

## కీలక అంశాలపై పంకజ్ జైన్‌తో ఏపీ సీఎస్ చర్చలు





విజయవాడ: కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ శుక్రవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోలియం చమురు మరియు సహజ వాయువు రంగానికి సంబంధించి లైసెన్సులు, క్లియరెన్స్‌ల కోసం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్రోకెమికల్ ప్రాజెక్టుల స్థాపనకు సంబంధించిన ఫీజులు, వాటి నిర్వహణ వంటి కీలక అంశాలపై ఈసమావేశంలో ఇరువురు ప్రధానంగా చర్చించారు. అదే విధంగా ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న పెట్రోలియం మైనింగ్ లీజులు మరియు అన్వేషణ, ఉత్పత్తి కార్యకలాపాలను తిరిగి ప్రారంభించడానికి అవసరమైన వేగవంతమైన అనుమతులు మంజూరుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అంతేగాక చమురు మరియు గ్యాస్ మరియు మైనింగ్ ప్రాజెక్ట్‌ల ఆపరేషన్ కోసం సమ్మతి మరియు ఇటీవల పెరిగిన ఎస్టాబ్లిష్‌మెంట్ ఫీజులు, రుసుములు ముఖ్యంగా ఉత్పత్తితో అనుసంధానించబడిన వేరియబుల్ కాంటినెంట్ అంశం గురించి కూడా చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రో కెమికల్ ప్రాజెక్టు ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంపై కూడా వారు చర్చించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించబడి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని సిఎస్ జవహర్ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పంకజ్ జైన్ లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చమురు, సహజవాయువు రంగాల్లో చేపట్టే ప్రాజెక్టుల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కేంద్ర పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ అన్ని విధాలా కట్టుబడి ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించి ఈ రంగంలో నెలకొన్న ముఖ్యమైన సమస్యల సత్వర పరిష్కారానికి కలిసి పని చేద్దామని పంకజ్ జైన్ సిఎస్ డా.జవహర్ రెడ్డికి సూచించారు.

## గతంలో ఈశాన్య రాష్ట్రాలను దూరంగా పెట్టేవారు

### బిజెపి ప్రభుత్వం అంకితభావంతో అభివృద్ధికి కృషి

### గౌహతిలో ఎయిమ్స్ ప్రారంభించిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,ఏప్రిల్14: ఈశాన్య రాష్ట్రాలకు గత ప్రభుత్వాలు చాలా దూరంగా ఉండేవని, వాటిని దగ్గరకు చేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఆయన శుక్రవారం అస్సాంలో బిహు ఉత్సవాల్లో పాల్గొనడంతోపాటు గువాహటిలో అఖిల భారత వైద్య, విజ్ఞాన శాస్త్రాల సంస్థ ఎయిమ్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రూ.14,300 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన ,ప్రారంభోత్సవాలు చేశారు. గువాహటి బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ, రొంగలి బిహు పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ సందర్భంలో ఈశాన్య రాష్ట్రాలు, అస్సాంలో వైద్య, ఆరోగ్య సదుపాయాలు నూతన బలాన్ని సంతరించుకున్నట్లు తెలిపారు. నేడు ఈశాన్య రాష్ట్రాలకు మొట్టమొదటి ఎయిమ్స్ వచ్చిందని, అస్సాంకు మూడు వైద్య కళాశాలలు వచ్చాయని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు గత ప్రభుత్వాలు చాలా దూరంగా ఉండేవని, వాటిని అభివృద్ధి చేసేందుకు బీజేపీ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో తొమ్మిదేళ్ల నుంచి జరుగుతున్న అభివృద్ధి గురించి తాను మాట్లాడినప్పుడల్లా, కొందరు ఆందోళనకు గురవుతున్నారన్నారు. అస్సాంలో అభివృద్ధి ఘనత తమకు రావడం లేదని వారు ఆవేదన చెందుతున్నా రన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో మొట్టమొదటి ఎయిమ్స్‌ను ఆయన జాతికి అంకితం చేశారు. దీనిని రూ.1,123 కోట్ల వ్యయంతో నిర్మించారు. అదేవిధంగా నల్బరి వైద్య కళాశాల, నాగావ్ వైద్య కళాశాల, కోక్రజర్ వైద్య కళాశాలలను వర్చువల్ విధానంలో మోదీ ప్రారంభించారు. ఎయిమ్స్ ఆసుపత్రి అస్సాం ప్రజలకు మాత్రమే కాకుండా ఇతర ఈశాన్య రాష్ట్రాలకు కూడా వైద్య సేవలను అందిస్తుందన్నారు. మోదీ ప్రారంభించిన మూడు వైద్య కళాశాలల్లో 500 పడకలు ఉన్నాయి. వీటిలో 24 అండర్‌గ్రాడ్యుయేట్ డిపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ఈ కళాశాలలు సంవత్సరానికి 100 మంది ఎంబీబీఎస్ విద్యార్థులను చేర్చుకుంటాయి. దీంతో అస్సాంలో మొత్తం ఎంబీబీఎస్ విద్యార్థుల సంఖ్య 1,500 అవుతుంది.


## అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన సీఎం జగన్



తాడేపల్లి: డా.బీఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రులు విశ్వరూప్, ఆదిమూలపు సురేష్, ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ హాజరయ్యారు. దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు. "బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం" అని సీఎం పేర్కొన్నారు."ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారతలో చారిత్రక అడుగులు ముందుకేశాం. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు" అంటూ సీఎం జగన్ ట్వీట్ చేశారు.

## ఏపీలో దళిత వ్యతిరేక ప్రభుత్వం: చంద్రబాబు

గుడివాడ: రాష్ట్రంలో దళిత వ్యతిరేక ప్రభుత్వ పాలన సాగుతోందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌కు నిజమైన వారసుడు ఎన్టీఆరేనని చెప్పారు. వైకాపా పాలనలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. సీఎం జగన్ పాపాలు పరాకాష్ఠకు చేరాయన్నారు. దళిత వైద్యాధికారి అచ్చెన్న చనిపోతే సీఎం నోరు మెదపలేదని మండిపడ్డారు. తెదేపా పాలనలో దళితుల అభ్యున్నతికి కృషి చేశామని ఆయన చెప్పారు. కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిగా ప్రతిపాదించి గెలిపించింది తెదేపానేనని తెలిపారు. దళిత నేత జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్‌ను చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. అనంతరం స్థానిక తెదేపా నేత వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన పాస్టర్ల సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవాభావంతో క్రైస్తవ సంఘాలు పనిచేస్తున్నాయని కొనియాడారు. సీఎం జగన్ బాధ్యతను విస్మరించి దోపిడీనే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. పేదరిక నిర్మూలనకు క్రైస్తవ సంఘాలు కృషి చేస్తున్నాయని.. తెదేపాతో కలిసి పనిచేస్తే ఆర్థిక అసమానతలను తొలగించవచ్చని చెప్పారు. తెదేపా హయాంలో దేవాలయాలు, చర్చిలు, మసీదులపై దాడులు జరిగితే తీవ్రంగా పరిగణించి చర్యలు తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు



## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యథాతథం

### ప్రైవేటీకరణ నుంచి తప్పుకోలేదన్న కేంద్రం

### కేంద్రమంత్రి కులస్తే ప్రకటనపై కేంద్రం వివరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్14: విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ అంశాన్ని వెనక్కి తీసుకోలేదని కేంద్ర ఉక్కుశాఖ ప్రకటించి ంది. పెట్టుబడుల ఉపసంహరణ పక్రియ పురోగతిలో ఉందని పేర్కొ ంది. పెట్టుబడుల ఉపసంహరణ పక్రియ ఆగలేదని కేంద్రం వివరించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ పనితీరును మెరుగుపర్చేందుకు కంపెనీ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణపై కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే చేసిన వ్యాఖ్యలతో గందరగోళం నెలకొనడంతో కేంద్రం తాజాగా కీలక ప్రకటన చేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకర ణపై వెనక్కి తగ్గేది లేదని కేంద్రం స్పష్టం చేసింది. ప్రధాని రోజ్‌గార్ యోజన మేళాలో పాల్గొనడానికి గురువారం విశాఖపట్నం వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే పోర్టు స్టేడియంలో ఉదయం 11.30 గంటలకు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతానికి ఎ÷-లాంటు విక్రయం ఆలోచన లేదన్నారు. రాబోయే రోజుల్లో కర్మాగారాన్ని బలోపేతం చేస్తామని.. ముడి పదార్థాలు, సొంత గనులు వంటి సమస్యలున్నాయని, వాటి పరిష్కారంపై దృష్టి పెడుతు న్నామని చెప్పారు. దీంతో ప్రైవేటీకం´ణపై కేంద్రం వెనకడుగు వేసిందని అంతా అనుకున్నారు. విశాఖ ఉక్కు విక్రయంపై కేసీఆర్ దెబ్బకు కేంద్రం దిగి వచ్చిందని తెలంగాణ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. 'విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎలా అమ్ముతారో చూస్తాం. సింగరేణి అధికారులను పంపి అధ్యయనం చేయిస్తామని సీఎం కేసీఆర్ చెప్పగానే విశాఖ ఉక్కును అమ్మే ప్రతిపాదనను తాత్కాలికంగా విరమించుకుం టున్నట్లు కేంద్రం ఇప్పుడే ప్రకటిం చింది. కేసీఆర్ దెబ్బ ఎట్లుంట దంటే.. గట్లుంట ది' అని హైదరా బాద్‌లో చెప్పారు. ఏపీలో అధికార పక్షం నోరుమూసుకున్నా.. ప్రతిపక్షం ప్రశ్నించకపోయినా.. కార్మికులు, ప్రజలు, బీఆర్ఎస్ పోరాటం చేసినందుకే కేంద్రం దిగి వచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గిందని మరో తెలంగాణ మంత్రి హరీశ్‌రావు కూడా స్పష్టం చేశారు. అయితే కొద్ది గంటల్లోనే కేంద్ర మంత్రి మాట మార్చేశారని కార్మిక నాయకులు ఆరోపించారు. విశాఖ నోవాటెల్‌లో మంత్రి కులస్తేతో విశాఖ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఉక్కు కార్మిక సంఘ నాయకులు ఆదినారాయణ, అయోధ్యరామ్, మంత్రి రాజశేఖర్, వరసాల శ్రీనివాసరావు సమావేశ మయ్యారు.




## చంద్రబాబుకి మాజీ మంత్రి కొడాలి నాని సవాల్



గుడివాడ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్ విసిరారు. గుడివాడలో పేదలకు ఇళ్ల కోసం ఒక్క ఎకరం చంద్ర బాబు కొన్నారా. చంద్రబాబు ఒక్క ఎకరం కొన్నా రాజకీయాలు వదిలేస్తానని అన్నారు. చంద్రబాబు ఓ 420. అంబేద్కర్ జయంతి రోజున చంద్రబాబు లాంటి వ్యక్తి గురించి మాట్లాడటం సరికాదు. 1999లో చంద్రబాబు సీఎం గా వచ్చి ఇక్కడ పోటీ చేయాలని చెబితే అభ్యర్థి ఓడి పోయారు. దేవుడి దయవల్ల 2004, 2009లో నన్ను గెలిపించాలి అని చంద్రబాబు అనలేదు కాబట్టి నేను గెలిచానని అన్నారు. 2014లోరావి, 2019లో అవినాష్ ను గెలిపించాలని కోరితే ఓడించారు. చంద్ర బాబు జిత్తుల మారి నక్క. చంద్ర బాబు గుడివాడ కు చేసింది ఏమీ లేదు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు గుడివాడ కు ఏం చేశారని నిలదీసారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలకు మద్దతు పలికిన చంద్రబాబు ఎందుకు ఇక్కడ ప్లై ఓవర్లు కట్టలేదో చెప్పాలి. గుడివాడ ఎన్టీఆర్ పుట్టిన గడ్డ అని చంద్రబాబు ఇపుడు దొంగ ప్రేమ ఒలక పోస్తున్నారు. గుడివాడ నియోజక వర్గంలో ప్లై ఓవర్లు, రోడ్లు, పేదలకు ఇళ్లను కడుతూ అభివృద్ధి చేస్తున్నాం. నిమ్మకూరు వెళ్తే చంద్రబాబు ఉండటానికి ఎవరూ ఇల్లు కూడా ఇవ్వలేదు. అందుకే బస్సులో చంద్ర బాబు పడుకున్నాడు. పెళ్ళైన 42 ఏళ్లకు అత్తగారు ఇంటికి వెళ్ళి పడుకున్న చంద్ర బాబుకు సిగ్గు ఉందా అని అన్నారు. నిమ్మకూరు లో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలను కట్టించింది నేను, జూనియర్ ఎన్టీఆర్. 60 లక్షలు పెట్టి 2003లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేశాం. నిమ్మకూరు పై ప్రేమ ఉన్నది పెద్ద ఎన్టీఆర్, హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ మాత్రమే. నిమ్మకూరులో జూనియర్ ఎన్టీఆర్ కు తప్ప ఎవరికీ ఆస్తులు లేవని అయన అన్నారు.

## 70వ రోజుకు చేరుకున్న లోకేశ్ పాదయాత్ర

నంద్యాల,ఏప్రిల్14 : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్ర కర్నూలు జిల్లాలో కొనసాగుతోంది. డోన్ నియోజకవర్గం గుడిపాడు క్యాంప్ సైట్ నుంచి 70వ రోజు యువగళం పాదయాత్రను శుక్రవా రం యువనేత ప్రారంభించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమ ంలో డోన్ టీడీపీ ఇంఛార్జ్ సుబ్బారె డ్డి, ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలు పాల్గొన్నారు. సాయంత్రం ప్యాపిలి బీసీ కాలనీలో 900 కిలోమీటర్ల మైలురాయిని లోకేష్ చేరుకోనున్నా రు. మరోవైపు లోకేష్ ను చూసేం దుకు అభిమానులు, మహిళలు పెద్దఎత్తున రోడ్డుపైకి వస్తున్నారు. తమ అభిమాన నేతను కలిసి సమస్య లను చెప్పుకుంటామని అన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు తీర్చుతామంటూ లోకేష్ హామీ ఇస్తూ ముందుకు సాగుతు న్నారు. పాదయాత్ర చేస్తున్న లోకేష్‌ను గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య నాయకులు, డోన్ నియోజ కవర్గం, పోతుదొడ్డి, మానుదొడ్డి గ్రామాల మామిడి రైతులు కలిసి తాము పడుతున్న బాధలను విన్నవిం చారు. గొర్రెలు, మేకల అభివృద్ధిపై గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య నాయకులు యువనేతకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 1.76 కోట్ల గొర్రెలు, 55.22 లక్షల మేకలు ఉన్నాయని.. గొర్రెలు, మేకల పెంపకానికి అవసరమైన పచ్చిక బయలు భూములు తగ్గిపోయా యన్నారు. ఎన్.సీ.డీ.సీ పథకంలో సబ్సిడీ 20 శాతమే ఉందని.. దాన్ని 75శాతానికి పెంచాలని కోరారు. జీవాలకు షెడ్లు నిర్మించి ప్రకృతి విపత్తుల నుంచి కాపాడాలన్నారు. గొర్రెలు, మేకల పెంపకం దారులకు 50 ఏళ్లకే పెన్షన్లు అందించాలి నేతలు కోరారు. దీనిపై లోకేష్ స్పందిస్తూ... బడుగు, బలహీన, అణగారిన వర్గాలను టీడీపీ ప్రభుత్వం ఆదుకున్నదని తెలిపారు. గతంలో సబ్సిడీపై గొర్రెలు, మేకల యూనిట్లను అందించామన్నారు. ఉచిత ఇన్సూరెన్స్ అందించి జీవాల పెంపకందారుల నష్టాలను తగ్గించామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక సబ్సిడీలు పెంచుతామని హామీ ఇచ్చారు. జీవాలకు షెడ్లు నిర్మిస్తాం. 50ఏళ్లకు పెన్షన్లపై మ్యానిఫెస్టోలో స్పష్టతనిస్తామని లోకేష్ వెల్లడించారు.

# సంపాదకీయం

శనివారం 15-04-2023

## కాంగ్రెస్ కు పునరజ్జీవం సాధ్యమేనా

రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో 'హస్త' రేఖలు మారి పోయాయి. కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ మంచి రోజులు వస్తాయనే ఆశలు ఊపిరి పోసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీలో, పార్టీ అభిమానుల్లో జోష్ పెరిగింది. ముఖ్యంగా, కాంగ్రెస్ పట్ల ప్రేమ కంటే, కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ నేతృత్వంలోని బీజేపీ సర్కార్ పట్ల వ్యతిరేకత కోణంలో రాజకీయాలను విశ్లేషించే రాజకీయ పండితులు ఆ ఆశలను సజీవంగా ఉంచే విధంగా విశ్లేషణలు వినిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ ఫస్ట్ ఫ్యామిలీ బయటి వ్యక్తి, మల్లికార్జున ఖర్గే ఎన్నిక కావడం అంతవరకు పార్టీ భవిష్యత్ పట్ల ఆశలు వదులుకున్న జీ 23 నేతలు సహా, అంతవరకు స్తబ్దుగా ఉన్న నాయకులు, కార్యకర్తలు కూడా కొంత క్రియాశీలంగా మారారు. అదే క్రమంలో హిమచల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీలో నిజంగానే కొత్త ఉత్సాహం కనిపించింది. భారత్ జోడో యాత్ర పూర్తిచేసుకుని విదేశీ యాత్రలకు వెళ్ళిన రాహుల్ గాంధీ, బ్రిటన్ లో చేసిన వ్యాఖ్యలు దేశంలో దుమారం లేపాయి. ముఖ్యంగా భారత దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, అయినా అమెరికా, యూరప్ దేశాలు పట్టించుకోవడం లేదని చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్నే రేపాయి. భారతీయ జనతా పార్టీ ( బీజేపీ) రాహుల్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పు పట్టింది. భారత అంతర్గత వ్యవహారాల్లోకి విదేశాల జోక్యాన్ని రాహుల్ గాంధీ ఆహ్వానించారని ఆరోపించింది. అందుకు ఆయన దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని పార్లమెంట్ లోపల వెలుపల కూడా డిమాండ్ చేసింది.అదే సమయంలో కాంగ్రెస్ సారథ్యంలోని ప్రతిపక్ష పార్టీలు అదానీ– హిడెన్ బర్గ్ వివాదంపై జేపీసీకి డిమాండ్ చేయడంతో పార్లమెంట్ రెండవ విడత బడ్జెట్ సమావేశాలు, పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. రూ. 45లక్షల కోట్ల బడ్జెట్ ఒక్క నిముషం చర్చ లేకుండానే 'సభ' ఆమోదం పొందింది. అదే సమయంలో ప్రధాని మోడీ ఇంటి పేరుకు నేర చరితులకు సంబంధం అంటకడుతూ, 'అందరు దొంగల ఇంటి పేరు మోడీనే ఎందుకుంటుందంటూ రాహుల్ గాంధీ ఎప్పుడో 2019లో చేసిన వ్యాఖ్యలు రాహుల్ గాంధీ మెడకు ఉచ్చు బిగించాయి. ఈ వ్యాఖ్యల పై దాఖలైన కేసులో గుజరాత్ లోని సూరత్ కోర్టు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు నిచ్చింది. రెండేళ్ల జైలుశిక్ష విధించింది. రాహుల్ గాంధీ దోషిగా తేలిన పర్యవసానంగా, అయనపై అనర్హత వేటు పడింది. లోక్ సభ సభ్యత్వం రద్దయింది.ఇప్పుడు ఇందుకు సంబందించి సుప్రీం కోర్టులో కేసు నడుస్తోంది. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా రాహుల గాంధీ వ్యక్తిగత, రాజకీయ భవిష్యత్ ఆధారపడి ఉంటుంది. సూరత్ కోర్టు విధించిన రెండేళ్ళ జైలు శిక్షను సుప్రీం కోర్టు ధృవీకరిస్తే, రాహుల్ గాంధీ ప్రస్తుత సభ్యతం కోల్పోవడమే కాకుండా మరో ఎనిమిదేళ్ళ పాటు ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను కూడా కోల్పోతారు. సుప్రీం కోర్టు సూరత్ కోర్టు విధించన శిక్షను రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలానికి తగ్గిస్తే, అనర్హత వేటు తొలిగి పోతుంది. ఆయన వాయనాడ్ ఎంపీగా కొనసాగుతారు. ఎన్నికల్లోనూ పోటీ చేసందుకు అర్హత పొందుతారు.రాహుల్ గాంధీ, కాంగ్రెస్ కష్టాలు అక్కడితో తీరి పోతాయా అంటే అలాంటి సంకేతాలు కనిపించడం లేదు. రాహుల్ గాంధి పాదయాత్ర 'సక్సెస్' తర్వాత కూడా ఆయన నాయకత్వానికి ఇంటా బయట ఎక్కడా సంపూర్ణ ఆమోదం లభించడం లేదు. రాహుల్ నాయకత్వం పై ప్రజల విశ్వాసం సంగతి పక్కన పెట్టినా, కాంగ్రెస్ నాయకులకు, మిత్ర పక్షాలకు సైతం రాహుల్ నాయకత్వం పై పూర్తి భరోసా విశ్వాసం ఏర్పడలేదు. నరనరాల్లో కాంగ్రెస్ రక్తం నింపుకున్నా కేంద్ర మాజీ మంత్రి ఏకే అంటోనీ కుమారుడు అనిల్ కె అంటోనీ, కాంగ్రెస్ పార్టీలో పుట్టి, కాంగ్రెస్ పార్టీలో ఎదిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, స్వాతంత సమర యోధుడు,రాజాజీగా పేరొందిన, స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త. స్వతంత్ర భారతదేశపు మొదటి, చివరి గవర్నర్ జనరల్. చక్రవర్తి రాజగోపాలాచారి మనవడు సి ఆర్ కేశవన్ ఒకే వారంలో రోజుల తేడాలో కాంగ్రెస్ ను వదిలి బీజేపీలో చేరారు. నిజానికి ఇక్కడ కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరటం విశేషం కాదు. బీజేపీ సిద్ధాంతాలు నచ్చి లేదా మోదీ పాలన బ్రహ్మాండం అనుకుని వారు బీజేపీలో చేరితే అది వేరే విషయం. అయితే, ఇక్కడ ఆ ముగ్గురిలో ఏ ఒక్కరు కూడా బీజేపీ నచ్చి బీజేపీలో చేరలేదు. కాంగ్రెస్ నచ్చక, రాహుల్ గాంధీ నాయకత్వం నచ్చక, ఇక కాంగ్రెస్ పార్టీని బతికించడం అయ్యే పని కాదని మరో గత్యంతరం లేక బీజేపీలో చేరారు. నిజానికి ఈ ముగ్గురు మాత్రమే కాదు, కపిల్ సిబల్, గులాన్ నబీ ఆజాద్, చౌదరి బీరేంద్ర సింగ్,కెప్టెన్ అమరీందర్ సింగ్, రావ్ ఇంద్రజిత్ సింగ్, జ్యోతిరాదిత్య సింధియా, జితిన్ ప్రసాద, ఆర్పీఎన్ సింగ్, హార్దిక్ పటేల్ ఇలా చెప్పుకుంటూ పోతే, ఈ స్కోర్ సెంచరీ దాటేస్తుంది. ఇంతమందిలో ఏ ఒక్కరూ కూడా కాంగ్రెస్ సిద్ధాంతాలు లేదా విధానాలు నచ్చక పార్టీని వదిలి పోలేదు. రాహుల్ గాంధీ నాయకత్వం నచ్చక, అయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవం సాధ్యం కాదన్న నిర్ణయానికి వచ్చి మనసు రాయి చేసుకుని మరీ కాంగ్రెస్ ను వదిలి పెట్టి పోయారు. అదానీ వ్యవహారంలో రాహుల్ గాంధీ తీసుకున్న స్టాండ్ తో విభేదించి ఎన్సీపీ అధినేత శరద్ పవార్, తృణమూల్ అధినాయకురాలు మమతా బెనర్జీ కాంగ్రెస్ కు దూరంగా అడుగులు వేస్తున్నారు. అలాగే, సావర్కార్' ను అవమానిస్తూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై శివసేన ఉద్ధవ్ థాక్రే) భగ్గు మంది. ఇలా మిత్ర పక్షాలు రాహుల్ కారణంగా కాంగ్రెస్ కు దురమవుతున్నాయి. అందుకే, మళ్ళీ సోనియా గాంధీ తెరమీదకు వచ్చి, బీజేపీని ఓడించేందుకు ప్రతిపక్షాలు కలసిరావాలని పిలుపు నిచ్చారు. కానీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో పని చేసేందుకు ప్రతిపక్షాలు సిద్ధంగా లేవు. విపక్షాల ఐక్యతకు రాహుల్ గాంధీనే అవరోధం అనే అభిప్రాయం బలపడుతోందని పరిశీలకులు అంటున్నారు.

# ఏపీ లీడర్స్... సౌండ్...

విజయవాడ, ఏప్రిల్ 14, ఆంధ్రప్రదేశ్ లోని రాజకీయ నేతలే అత్యంత సంపన్నులు. వారు వ్యాపారాలు చేసి సంపాదించారా? లేక రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆస్తులు కూడబెట్టారా? అన్నది పక్కన పెడితే దేశంలో అత్యంత సంపన్నులైన రాజకీయవేత్తలుగా ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ లీడర్స్ ముద్ర పడిపోయారు. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్యేల కొనుగోళ్ల అంశం తరచూ తెరమీదకు వస్తుంది. అందులో ఎంత నిజముందో తెలియదు కాని కోట్ల రూపాయలు పోసి ఎమ్మెల్యేలను తమవైపునకు తిప్పుకునేందుకు కూడా రాజకీయ పార్టీ అధినేతలు వెనుకాడరన్నది దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్?తో పాటు తెలంగాణలో రాజకీయ పార్టీలు తక్కువేమీ కాదు. అధికారం కోసమో..కాసుల కోసమో చెప్పలేదు కానీ ఇక్కడ కూడా జంపింగ్ జపాంగ్‌లు ఎక్కువగానే కనిపిస్తారు. ఎన్నికలు జరిగిన కొద్ది కాలానికే అధికార పార్టీవైపు మొగ్గు చూపుతుంటారు. తాజాగా అసోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ సంస్థ జాబితాలోనూ అదే జరిగింది. దేశంలోనే అత్యంత సంపన్నులైన ముఖ్యమంత్రుల్లో జగన్ మొదటి స్థానంలో ఉండగా, అత్యంత ధనిక ఎమ్మెల్యేల్లో ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు ఉండటం విశేషం. ఇక తెలుగుదేశం పార్టీలోనూ పోటీ చేసే వారు అత్యధికంగా ధనవంతులే. గత ఎన్నికల సమయంలో వారు నామినేషన్ సందర్భంగా వేసిన అఫడవిట్‌లోనూ ఇదే విషయం స్పష్టమయింది. ఏపీలో గత ఎన్నికల్లో నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన టీడీపీ అభ్యర్థి బొల్లినేని కృష్ణయ్య ఆస్తులు 689 కోట్లు. నెల్లూరు సిటీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన పొంగూరు నారాయణ కూడా 668 కోట్లతో చంద్రబాబుతో పోటీ పడుతున్నారు. ఇక గత ఎన్నికల్లో అత్యల్పంగా విశాఖ సౌత్ అసెంబ్లీకి పోటీ చేసిన పార్టీ అభ్యర్థి డి.వి. రమణ ఆస్తులు కేవలం మూడు వందల రూపాయలు అని పేర్కొన్నారు. అలాగే పశ్చిమగోదావరిలోని చింతలపూడి స్థానానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి సొంగ గీత ఆస్తులు 428 రూపాయలు మాత్రమే. వినుకొండ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఉస్తాలా ఆస్తులు 989 రూపాయలేనట. సోసియేషన్ ఆఫ్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్ సంస్థ దేశంలోని ముఖ్యమంత్రుల ఆస్తుల వివరాలతో పాటు సంపన్నులైన ఎమ్మెల్యేల ఆస్తులను కూడా ప్రకటించింది. ఏపీ ముఖ్యమంత్రి జగన్న 510 కోట్ల విలువైన ఆస్తుండగా, చంద్రబాబుకు 650 కోట్ల విలువైన ఆస్తులున్నాయని తేల్చారు. ఎమ్మెల్యేల్లో అత్యంత సంపన్నుడిగా కర్ణాటకకు చెందిన ఎమ్మెల్యే నాగరాజు ఉన్నారు. ఆయనకు వెయ్యి కోట్ల ఆస్తులున్నాయి. ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఆయన దేశంలోనే అత్యంత సంపన్నుడైన ఎమ్మెల్యేగా నిలిచాడు. ఆ తర్వాత కర్ణాటక పీసీసీ చీఫ్ ప్రెసిడెంట్ డి.శివకుమార్. ఆయన ఆస్తులు 840 కోట్ల రూపాయలు. చంద్రబాబుకు 650 కోట్ల రూపాయల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచాడు. చంద్రబాబు తర్వాత గుజరాత్ కు చెందిన జయంతి భాయ్ సోమా భాయ్ పటేల్ కు ఉన్నారు.ఇది గత ఎన్నికలకు సంబంధించింది. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ నేతల అత్యంత సంపన్నులు ఉన్నారు. అత్యంత పేదలున్నారు. కానీ ఎన్నికల ఫలితాలు మాత్రం ఎప్పు?డూ డబ్బుతోనే ముడిపడతాయని అంచనా వేయడం పొరపాటే. అత్యంత సంపన్నులైన అభ్యర్థులు అనేక సార్లు ఓటమి పాలయిన ఘటనలు చాలా చోట్ల ఉన్నాయి. అందుకే డబ్బు సంపాదించగానే నామినేటెడ్ పదవి దక్కుతుందేమో తెలియదు కాని, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవడం అంత సులువు కాదన్నది అనేక సార్లు ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయి.

# చంద్రబాబు టూర్ లో కనిపించని నాని

విజయవాడ, ఏప్రిల్ 14, బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని చంద్రబాబు టూర్ లో కనిపించలేదు. దీంతో ఆయన వ్యవహార శైలి మరో సారి పార్టీ నేతల్లో చర్చనీయాశంగా మారింది.చంద్రబాబు పర్యటనలో పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని కనిపించకుండా పోయారు. చంద్రబాబు విజయవాడ పర్యటలో ఉండగా ఆయన తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే ఉండి వేరొక కార్యక్రమానికి హాజరు కావటం విశేషం. దీంతో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నేత చంద్రబాబు వెనుక లేకపోవటంపై పార్టీ నేతల్లో చర్చ మెదలైంది. ఉమ్మడి జిల్లాలో చంద్రబాబు మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు. మూడు నియోజవకర్గాల పరిధిలో మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటన జరుగుతుంది. చంద్రబాబు తొలి రోజు పర్యటనలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో టూర్ స్టార్ట్ అయ్యింది. వాస్తవానికి పార్లమెంట్ సభ్యుడి హోదాలో కేశినేని నాని చంద్రబాబుకు స్వాగతం పలకాల్సి ఉంది. అయినా ఆయన మాత్రం కనిపించలేదు. స్థానిక శాసన సభ్యుడు గద్దె రామ్మోహన్ మాత్రమే, చంద్రబాబుకు స్వాగతం పలికారు. నియోజకవర్గంలో పలువురు నేతలు తెలుగు దేశం పార్టిలో చేరటంతో వారికి చంద్రబాబు కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు.విజయవాడలో పర్యటించిన చంద్రబాబు ముఖ్యమంత్రి జగన్ ను సైకో అంటూ మండిపడ్డారు. ఇంటింటికీ సీఎం జగన్ స్టిక్కర్లు అతికిస్తున్నారని, మన ఇళ్ల మీద సైకో బొమ్మలేంటని చంద్రబాబు ప్రశ్నించారు. వేరే వారి ఇళ్ల గోడల పై రాయాలన్నా, ఎలాంటి కరపత్రాలు, బొమ్మలు అతికించాలన్నా ఇంటి యజమానుల అనుమతి తప్పనిసరగా ఉండాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎవరి అనుమతి తీసుకొని వాలంటీర్లు జగన్ స్టిక్కర్లు ప్రజల ఇళ్ల గోడలపై అతికిస్తున్నారో చెప్పాలన్నారు. ప్రజలసొమ్ము జీతంగా తీసు కుంటున్న వాలంటీర్లు సైకో ముఖ్యమంత్రి కోసం ఎలాపనిచేస్తారా అని నిలదీశారు.జగన్ సమాజానికి పట్టిన క్యాన్సర్ అని, జగన్ బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. క్యాన్సర్ మాదిరిగానే, జగన్ కూడా సమాజాన్ని, మరీ ముఖ్యంగా ఆడబిడ్డల్ని పట్టిపీడిస్తున్నాడని ఫైర్ అయ్యారు. నిత్యావసర ధరలు .. గ్యాస్ సిలిండర్ ధర పెరిగిందో లేదో ఆడబిడ్డలు చెప్పాన్నారు. నూనె ధర బాగా పెరిగాయని, సలసలకాగే నూనెలో జగన్ ను వేస్తే, అప్పుడే అతనికిబుద్ధి వస్తుందని చంద్రబాబు అన్నారు. మద్యం ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు ఎంతపెరిగాయో అందరికి తెలిసిందేనని అన్నారు. విద్యుత్ ఛార్జీలు ఈనెల నుంచి రూ. 5,500 కోట్లు పెంచుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. యూనిట్ కు 50పైసలు పెంచుతున్నారని, ఇదే కదా బాదుడేబాదుడు అంటే అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. జగన్ ఇచ్చేది పదిరూపాయలు... గుంజేది వంద రూపాయలన్న విషయాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. అబద్ధాలతో, మోసాలతో ప్రజల్ని నమ్మిస్తున్న జగన్ ప్రజల నమ్మకం.. భవిష్యత్ కానే కాదని చంద్రబాబు అన్నారు. జగనే రాష్ట్రానికి పట్టిన దరిద్రం, జగన్ ఉంటే రాష్ట్రం అంధకారమేన్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే మనల్నిచూసి భయపడిన వారు, ఇప్పుడు మనల్ని అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని, వారందరికి రాబోయే రోజుల్లో గట్టిగా సమధానం ఇవ్వాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# రాష్ట్ర జాతరగా గంగమ్మ జాతర



తిరుపతి, ఏప్రిల్ 14, తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం.. తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకుంది.. ఇక నుంచి గంగమ్మ జాతరను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.. గత ఏడాది ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు గంగమ్మ ఆలయాన్ని సందర్శించి.. అమ్మవారిని దర్శించుకున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఈ సందర్భంగా గంగమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని కోరారు ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. ఇక, ఇప్పుడు దీనిపై నిర్ణయం తీసుకున్న సర్కార్.. గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా పేర్కొంది.. సీఎం జగన్ తీసుకున్న ఈ నిర్ణయంతో గంగమ్మ జాతర అత్యంత వైభవం జరుపనున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్యే భూమన.తిరుపతిలో వారం రోజులపాటు శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహిస్తుంటారు.. ఈ గంగమ్మ జాతరను వారం రోజులు వివిధ రకాల వేషదారణలను ధరించి అమ్మవారిని దర్శించుకుంటారు భక్తులు? ఈ జాతర జరిగినన్ని రోజులు అమ్మ వారిని తిట్లు తిడుతుంటారు అదేంటని ఇక్కడి ప్రజలను అడిగితే అమ్మ వారికి అలా తిట్టడం అంటెనే ఇష్టమని చెబుతుంటారు. అలా వారం రోజులు రోజు ఒక్కో వేషం వేస్తూ అమ్మ వారిని కొలవడం అనవాయితీ. ఈ వారం రోజులు తలపై వేయికళ్ల దుత్తలు పెట్టుకుని, శరీరానికి వేపాకును వస్త్రాలుగా ధరించి అడు గడుగునా పొర్లు దండాలు పెడుతూ, చిత్ర విచిత్ర వేషధారణలతో, డప్పుల దరువులతో, పంబాల వాయిద్యాలతో, సప్తసరాల నృత్యాల నడుమ అద్యంతం వైభవంగా తిరుపతి గంగమ్మ వారిని దర్శించుకుంటారు భక్తులు. అలా చేస్తే కొలిచిన వారికి కొలిచినన్ని వరాలనిస్తుందని భక్తుల నమ్మకం.. ఇక, అమ్మ వారిని వరాల తల్లి గంగమ్మ అని, విశ్వరూప మాత అని కొలుస్తుంటారు భక్తులు..ఇక, గంగమ్మ జాతరను తెలంగాణ రాష్ట్ర పండుగగా చెప్పుకునే బోనాలు, బతుకమ్మ, సమ్మక్క సారలమ్మ జాతరలతో పోలుస్తుంటారు.. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం కూడా గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది.. వారం రోజుల పాటు జరిగే జాతరలో నాలుగో రోజున గంగమ్మ అన్నయ్య అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వద్ద నుండి గంగమ్మకు సారె తిసుకురావడం అనవాయితీగా వస్తుంది. జాతర నాలుగో రోజున శ్రీవారి ప్రతినిధులుగా అధికారులు, అర్చకులు కలిసి పసుపుకవ్రస్త్రాస్త్రాస్త్రాస్త్రాలు గంప, చేట తదితర మంగళద్రవ్యాలను మేళతాళాలతో తీసుకొచ్చి పుట్టింటి సారెగా అందజేస్తారు. పూర్వం తిరుమల వచ్చే భక్తులు ముందుగా గంగమ్మను పూజించిన తర్వాతే స్వామివారి దర్శనానికి వెళ్లేవారట. ఇప్పటికీ అదే తరహాలో గంగమ్మ తల్లిని దర్శించుకున్నాకే శ్రీవారి దర్శనం చేసుకునే భక్తులు కూడా ఉన్నారు..ఈ జాతరకు ఎందుకంత ప్రాధాన్యత? అసలు గంగమ్మ ఎవరు? ఆమెకు భక్తులు ఎందుకు కొలుస్తారనే విషయాల్లోకి వెళ్తే.. రాజుల కాలంలో పాలెగాళ్లు తిరుపతిని పరిపాలించే వారు. ఆ రోజుల్లో ఒక పాలెగాడు తన రాజ్యంపై అధిక పెత్తనం చెలాయించే వాడు. ప్రజలు రాజు మాట జవధాటకుండా భయాందోళనకు గురిచేసేవాడు.. అంతేకాదు.. ఆ ప్రాంతంలోని అందమైన యువతులను చెరపట్టేవాడు.. ఎవరైనా పెళ్లి చేసుకున్నారంటే.. ఆ నవ వధువును ముందుగా పాలెగాడి దగ్గరకి పంపాల్సిందే.. వాడు అనుభవించాకే.. పెళ్లి చేసుకున్న వరుడు అనుభవించాలనే ఆంక్షలు విధించాడు.. ఆ సమయంలో స్త్రీ జాతిని రక్షించేందుకు జగన్మాత తిరుపతికి 2 కిలోమీటర్ల దూరంలోని అవిలాల గ్రామంలో కైకాల కులంలో గంగమ్మగా జన్మించిందని భావిస్తారు.. ఇక, యుక్తవయసుకొచ్చిన గంగమ్మపై యథావిధిగా పాలెగాడి కన్నుపడి ఆమెను బలాత్కరించబోయాడట. దీంతో గంగమ్మ తన విశ్వరూపాన్ని ప్రదర్శించిందట. తనను అంతమొందించేందుకు అవతరించిన పరాశక్తే గంగమ్మ అని తెలుసుకున్న పాలెగాడు పరుగులుపెట్టాడు.. దాక్కున్నాడు.. అలా దాక్కున్న పాలెగడిని భయటకు రప్పించేందుకు గంగమ్మ తల్లి వేరువేరు వేషాలను దరించిదట. అలా గంగమ్మ అనేక వేషాలు ధరించి మూడు రోజులపాటు పాలెగాడి కోసం గాలించింది.. అయినా పాలెగాడు దొరకకపోవడంతో నాలుగోరోజు గంగమ్మ దొరవేషం వేయడంతో.. తన ప్రభువైన దొర వచ్చాడనుకుని పాలెగాడు బయటకు రాగానే.. వాడి తల నరికి సంహరించిందని.. ఈ దుష్టశిక్షణను తలచుకుంటూ ఆ తల్లి తమను చల్లగా కాపాడాలని కోరుకుంటూ ఏటా ప్రజలు ఈ జాతర వైభవంగా జరుపుకోవడం అనవాయితిగా వస్తుంది

## బంగారం దొంగలు అరెస్టు

ఏలూరు పశ్చిమగోదావరి జిల్లా బంగారు షాపులు వద్ద రెక్కీ నిర్వహించి, బంగారు ఆభరణాలు చోరీ చేసే ముఠాను పెనుగొండ పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల కాలంలో పాలకొల్లు నుండి రాజమండ్రి వెళ్తున్న బస్సులో బంగారు ఆభరణాల వ్యాపారి వద్ద నుండి చోరీకి గురైన 850 గ్రాముల గాను..40 గ్రాముల బంగారం రికవరీ చేసి ముగ్గురు ముఠా సభ్యులు అరెస్ట్ చేశారు. నిందితులు మహారాష్ట్ర సోలాపూర్ జిల్లా లౌల్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించామని డిఎస్పి రవి మనోహరా చారి అన్నారు. .త్వరలోనే మిగిలిన ముఠా సభ్యులను అరెస్ట్ చేసి.. మిగిలిన బంగారు ఆభరణాలు, 2 లక్షల నగదు రికవరీ చేస్తామని వెల్లడించారు.

## విజయనగరంలో మహిళల పార్కు

విజయనగరం, ఏప్రిల్ 14, : ఓ వైపు ఇంట్లో ఇల్లాలిగా.. మరోవైపు పోటీ ప్రపంచంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఆహ్లాదాన్ని పంచేలా విజయనగరం నడిబొడ్డున ప్రత్యేకంగా పార్కు సిద్ధమైంది. మహిళలను ఆకర్షించేలా.. ఆరోగ్యం పంచేలా సకల సదుపాయాలున్న ఈ పార్కు త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్, విజయనగరం శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి చొరవతో కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రకాశం పార్కును ప్రత్యేకించి మహిళల కోసం తీర్చిదిద్దారు. అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమృత్ పథకం కింద మంజూరైన రూ. 1.10 కోట్లు, కార్పొరేషన్ సాధారణ నిధులు మరో రూ. 90 లక్షలతో పార్కు నిర్మాణ పనులు పూర్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8నే తొలుత దీన్ని ప్రారంభించాలనుకున్నా.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా పడిరది. త్వరలోనే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గతంలో ఇక్కడ ప్రకాశం పార్కు ఉండేది. సుమారు దశాబ్ద కాలంగా ఆదరణకు నోచుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చొరవతో దీన్ని సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దారు. విజయనగరం పట్టణంలోని నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఈ పార్కు.. రాష్ట్రంలోనే మొదటి మహిళా పార్కుగా గుర్తింపు పొందనుంది. ఇందులో మహిళలు, చిన్నారులకు మాత్రమే ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు. ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా సదుపాయాలు కల్పించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్కుతోపాటు.. ఈత సాధన కోసం స్విమ్మింగ్ పూల్‌నూ ఏర్పాటు చేయడం విశేషం. పార్కులో ఎటువైపు చూసినా ప్రకృతి పలకరించేలా.. అందమైన చెట్లు ఆహ్లాదం కలిగిస్తున్నాయి. వీటికితోడు సుందరంగా వివిధ రకాల మొక్కలు నాటారు. పార్కులో వసతుల కల్పన, రోజువారి నిర్వహణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమిటీని నియమించాలని భావిస్తున్నారు. కార్పొరేషన్ పాలకవర్గంలో షార్కుకు అనుబంధంగా ఉన్న డివిజన్ల పరిధిలో మహిళా నాయకులకు కమిటీలో అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

## కోడికత్తి కేసు తుస్సు

విజయవాడ, ఏప్రిల్ 14, ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ నేతగా ఉన్నప్పుడు ఎయిర్ పోర్టులో జరిగిన కోడికత్తి దాడి ఘటనలో కుట్ర కోణం లేదని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎన్ఐఏ స్పష్టం చేసింది. నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావు టీడీపీ సానుభూతి పరుడు కాదని తెలిపింది. అలాగే ఎయిర్ పోర్టులోని ఫ్యూజన్ రెస్టారెంట్ ఓనర్‌కు అసలు ఈ ఘటనతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు కోర్టులో ఎన్ఐఏ తరపున కౌంటర్ దాఖలు చేశారు. గత వాయిదాలో సీఎం జగన్ తరపు న్యాయవాది రెండు పిటిషన్ లు దాఖలు చేశారు. విచారణకు రాకుండా మినహాయింపు ఇవ్వాలని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించేందుకు అడ్వకేట్ కమిషనర్ను నియమించాలని కోరుతూ పిటిషన్ వేశారు. అలాగే కోడి కత్తి కేసులో కుట్ర కోణాన్ని వెలికి తీయడంలో ఎన్ఐఏ ఫెయిల్ అయిందని ఆ దిశగా విచారణ పూర్తి స్థాయిలో చేపట్టేలా ఎన్ ఐ ఏ ను ఆదేశించాలని కోరుతూ మరో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై కౌంటర్లు దాఖలు చేయాలని నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావుతో పాటు ఎన్ఐఏను కోర్టు ఆదేశించింది. దీనిపై కౌంటర్ దాఖలు చేసిన ఎన్ఐఏ అసలు ఈ ఘటనలో కుట్ర కోణం లేదని తేల్చి చెప్పింది. ఇంకా లోతుగా విచారణ చెయ్యాలని వేసిన పిటిషన్ను కొట్టివేయాలని ఎన్ఐఏ కోర్టుకు విజ్ఞప్తి చేసింది. నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు తరపు లాయర్లు కూడా కౌంటర్ దాఖలు చేశారు. నిందితునికి ఏ పార్టీకి సంబంధం లేదని ఎన్ ఐ ఎ కౌంటర్ లో తెలిపిందిని నిందితుడి తరపు లాయర్లు చెప్పారు. సీ సీ టీవీ ఫుటేజ్ సేకరించామని ... రెస్టారెంట్ యజమానికి దాడితో సంబంధం లేదని తమ దర్యాప్తులో తేలినట్లు ఎన్ ఐ ఏ కౌంటర్ లో తెలిపిందన్నారు. ఈ కౌంటర్లపై వాదించేందుకు సమయం కావాలని సీఎం జగన్ తరపు న్యాయవాది సమయం అడగడంతో తదుపరి విచారణను పదిహేడో తేదీకి ఎన్ ఐఏ కోర్టు వాయిదా వేసింది. విశాఖ ఎయిర్ పోర్టులో సీఎం జగన్‌పై దాడి చేసిన నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు నాలుగేళ్లుగా జైల్లోనే ఉన్నారు. దాడి జరిగిన సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం జగన్ రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని ఎన్ఐఏ విచారణ చేయించాని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్ఐఏ విచారణ జరిపింది. చార్జిషీటు దాఖలు చేసింది. అయితే విచారణ ప్రారంభమయ్యే సమయంలో సీఎం జగన్ కుట్ర కోణం వెలికి తీయలేదని మరింత లోతుగా విచారణ జరపాలని పిటిషన్ వేయడం చర్చనీయాంశమయింది. అయితే ఎలాంటి కుట్రా లేదని.. ఎన్ఐఏ స్పష్టం చేయడంతో తదుపరి సీఎం జగన్ న్యాయవాదుల బృందం ఎలాంటి అడుగులు వేస్తుంది.. పైకోర్టుకు వెళ్లి మరింత లోతైన దర్యాప్తు కోసం ప్రయత్నిస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

## అధికారికంగా గంగమ్మ జాతర

తిరుపతి తిరుపతిలో నిర్వహించే గంగమ్మ జాతర కు పరిచయం అక్కరలేదు. తిరుమల శ్రీవారికి స్వయానా ఆమె చెల్లెలు. తిరుపతి గ్రామదేవతగా విరాజిల్లుతున్న తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి 900 సంవత్సరాల చరిత్ర ఉంది. ఒకనాటి తిరుపతి, పరిసర ప్రాంతాల ప్రజల ఆచార వ్యవహారాలను, వారి జీవన విధానాలను ప్రతిబింబించే అపురూప జాతర ఇది. అలాంటి గంగమ్మ జాతరను రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇకపై గంగమ్మ జాతరను అధికారికంగా నిర్వహించనుంది.. అత్యంత వైభవంగా జరిగే ఈ వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాక.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివస్తారు. వారం రోజుల పాటు భక్తులు విచిత్ర వేషధారణలతో కనిపిస్తారు. పురుషులు మహిళల వేషం వేసుకుని డ్యాన్స్ చేస్తూ, అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయం నిర్మించిన తర్వాత 12 ఏళ్లకు ఒకసారి కుంభాభిషేకం నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. కుంభాభిషేకం జరిగి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మరోవైపు మే 1వ తేదీ నుంచి 5 వరకు మహా కుంభాభిషేకం నిర్వహించాలని కంచి పీఠాధిపతులు తీర్మానించారు. తర్వాత మే 9న పుట్టింటి సారె, చాటింపుతో జాతర ప్రారంభమై.. 17న ముగుస్తాయి.

# జనసేన వర్సెస్ పరకాల ప్రభాకర్

హైదరాబాద్, ఏప్రిల్ 14, సోషల్ మీడియాలో పరకాల ప్రభాకర్ పోస్టులు చూసిన వారంతా ఆశ్చర్యపోతున్నారు. ఇంతకీ ఆ పోస్టులు ఆయనే పెడుతున్నారా లేకుంటే అకౌంట్ హ్యాక్ అయిందా అనే అనుమానం చాలా మందికి వచ్చింది. దీనిపై క్లారిటీ ఇచ్చిన ఆయన స్పృహలో ఉండి తానే ఆ పోస్టులు పెడుతున్నట్లు చెప్పుకున్నారు కూడా. దీంతో అసలు వివాదం ఎక్కడ మొదలైందని చాలా మంది నెటిజన్లు తీగ లాగడం మొదలు పెట్టారు. పరకాల ప్రభాకర్... తెలుగు రాజకీయాలు ఫాలో అయ్యేవారికి బాగా తెలిసిన వ్యక్తే. విద్యాధికుడిగా పేరున్న పరకాల ఈటీవీలో చర్చా గోష్టి నిర్వహించేవారు. అక్కడి నుంచి సడెన్‌గా రాజకీయ ప్రవేశం చేశారు. ప్రజారాజ్యంలో చేరి రాజకీయంగా తన ఫేట్‌ను పరీక్షించుకున్నారు. అక్కడ ఇమడ లేక బయటకు వచ్చేశారు. 2014లో టీడీపీకి దగ్గరై ప్రభుత్వ సలహాదారుగా కీలక పాత్ర పోషించారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఎలాంటి సందర్భంలోనూ తొణకని.. మాట జారని వ్యక్తిగా కనపడే పరకాల ప్రభాకర్ సోషల్ మీడియాలో భీభత్సకాండ సృష్టిస్తున్నారు. గత కొన్ని రోజులుగా పెడుతున్న పోస్టులు ఆయన అభిమానులనే కాదు సామాన్య జనాన్ని కూడా షాక్‌కు గురి చేస్తున్నాయి. బూతులతో రెచ్చిపోతున్న ఆయన పోస్టుల వెనుకున్న వివాదంపై అందరి ఫోకస్ ఉంది. ముఖ్యంగా జనసేన అభిమానులకు ఆయనకు మధ్య పెద్ద వార్ జరుగుతోంది. సోషల్ మీడియాలో రెండు వర్గాలు పోటాపోటీ బూతుల యుద్ధం నడుస్తోంది. గత 4 రోజులుగా సాగిన బూతుల వార్‌కు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు పరకాల ప్రభాకర్ పోస్ట్ చేశారు. 2021 డిసెంబర్ 10 న పరకాల ప్రభాకర్ ఉస్మానియా యూనివెర్సిటీలో జరిగిన ఎఇఆలీ టాక్‌లో తన ఆన్లైన్ ప్రసంగం యూట్యూబ్ లింక్‌ను ట్విట్టర్‌లో షేర్ చేశారు. 5 రోజుల క్రితం రాజేష్ చిరు007 అనే నెటిజెన్ “ డబ్బులకు అమ్ముడు పోయి ఉన్న పార్టీపై ఫేక్ ఆరోపణలు చేసే వాళ్ళు కూడా ఎఇఆలీ టాక్‌లో ప్రసంగించడం ఏంటి” అంటూ పరకాల ను



ఉద్దేశించి రిప్లై ఇవ్వడంతో వివాదం మొదలైంది. ఆ నెటిజన్ యాక్షన్‌కు పరకాల చాలా వల్గర్‌గా రియాక్ట్ అయ్యారు. విపరీతమైన బూతు పదజాలంతో సమాధానం ఇచ్చారు. ఇది చూసిన చాలా మంది షాక్‌కు గురయ్యారు. ఎప్పుడూ మర్యాదతో తప్పని మాట తీరుతో ప్రవర్తించే పరకాల నుంచి ఇలాంటి భాష ఊహించ లేదు. అందుకే పరకాల ట్విట్టర్ అకౌంట్ హ్యాక్ అయిందేమో అనుకున్నారు. చాలా మందికి పరకాలకు పర్సనల్‌గా కూడా మెసేజ్‌లు పెట్టారు. అకౌంట్ హ్యాక్ అయిందా అని ప్రశ్నిస్తున్న వారికి సమాధానంగా మరో పోస్టు పెట్టారు పరకాల. తన అకౌంట్ హ్యాక్‌కు గురి కాలేదని పరకాల పోస్ట్ ప్రత్యక్షమైంది. పూర్తి స్పృహతోనే పోస్టులు పెడుతున్నట్టు చెప్పుకొచ్చారు. తనను బూతులు తిడుతున్న వారితో మర్యాదగా మాట్లాడటం మానేశానంటూ చెప్పుకొచ్చారు. వారు ఏ భాషలో మాట్లాడితే తాను అదే భాషలో రిప్లై ఇస్తానని కూడా వార్నింగ్ ఇచ్చారు. పరకాల రిప్లైకి జనసేన అభిమానులుగా చెప్పుకుంటున్న వారు రెచ్చిపోయారు. ఒక్కసారిగా పరకాలపై సోషల్ మీడియాలో బూతులతో దండెత్తారు. వారికి ఏమాత్రం తగ్గకుండా పరకాల ప్రభాకర్ కూడా కౌంటర్లు ఇస్తూ వచ్చారు. 5 రోజులపాటు సోషల్ మీడియాలో జరిగిన ఈ వార్ చివరికి సద్దుమణిగింది. పనీ పాట లేకుండా తనపై బూతులతో విరుచుకు పడ్డ వారంతా తన ఎదురు దాడితో తోక ముడిచారనీ ఇంతటితో ఈ గొడవను ముగిస్తున్నానని చెప్పుకొచ్చారు పరకాల. వారు గనుక మళ్ళీ తలెత్తితే తాను మరింత పదునైన పదజాలంతో విరుచుకుపడతానంటూ వార్నింగ్ ఇస్తూ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టారు. పరకాలను ఆనేక పాత్రల్లో చూసిన జనాలు ఆయన ట్విట్టర్‌లో వాడిన భాష పెట్టిన పోస్టులు చూసి షాక్ తిన్నారు. టీవీల్లోనూ, సభల్లోనూ, ప్రత్యక్షంగానూ ఆయన మాటతీరు తెలిసిన వారంతా పరకాల నుంచి ఈ లాంగ్వేజ్ ఊహించలేదు అంటున్నారు. ప్రస్తుతానికి ఆయన ఎవరి ఫోన్ కాల్స్ పెద్దగా అటెండ్ చెయ్యడం లేదు. కానీ ఆయనకు అత్యంత సన్నిహితులు మాత్రం ఆ అకౌంట్, ఆ పోస్టులు ఆయనవేనని నిర్ధారించారు. తనపై దాడి చేస్తున్న వారిని వారి రూట్ లోనే ఎదుర్కోవడం కోసమే ఆ భాష ను పరకాల ప్రభాకర్ వాడారని చెబుతున్నారు . చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంలో కీలక పాత్ర పోషించారు పరకాల ప్రభాకర్. అయితే మధ్యలో వచ్చిన భేదాభిప్రాయాలతో ఆయన పార్టీ ఆఫీసులోనే ఆ పార్టీ ఒక విష వృక్షం అంటూ విమర్శలు చేశారు. అనంతరం దాని నుంచి బయటకు వచ్చేసారు. ఆ తరువాత కొన్నేళ్ళకు జనసేన పార్టీ పెట్టడం ఒకానొక సందర్భంలో పవన్ మాట్లాడుతూ ప్రజారాజ్యంపై పరకాల ప్రభాకర్ ఆరోపణలు చేసిన టైంలో తాను అక్కడ లేకపోవడం పరకాల అదృష్టం అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు. దీంతో జనసేన అభిమానులు పరకాల ప్రభాకర్‌ను ట్విట్టర్ వేదికగా ట్రోల్ చేస్తూ వచ్చారు.

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై అంతా రివర్స్ !

విశాఖపట్టణం, ఏప్రిల్ 14, ఊరించి ఊరించి ఉసూరుమనిపించారు కేంద్ర మంత్రి కులస్తే . రోజ్ గార్ మేళా లో పాల్గొనడానికి వైజాగ్ కు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి రిపోర్టర్ లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ స్టీల్ ప్లాంట్ ను ఇప్పటికిప్పుడే అమ్మబోవడం లేదని పైగా దానిని బలోపేతం చేసే చర్యలు చేపడుతున్నట్టు అన్నారు . దీనితో ఒక్కసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేగింది . స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ పై కేంద్రం వెనక్కి తగ్గిందంటూ ప్రచారం సాగింది . దానితో ఆ క్రెడిట్ ను క్లెయిమ్ చేసుకోవడానికి అన్ని పార్టీలు రంగం లోకి దిగాయి . కానీ సాయంత్రానికి సీన్ రివర్స్ అయింది. ఒకవైపు ఇదంతా తాము వైజాగ్ లో అడుగుపెట్టాకే జరిగింది అనీ , ఇవోఐ లో భాగంగా సింగరేణి తరపున బిడ్డింగ్ వేస్తామని అనగానే కేంద్రం దిగి వచ్చింది అని ఃఖీూ నేతలు అన్నారు . ఏకంగా హరీష్ రావు లాంటి సీనియర్ నేత కూడా ఇదంతా తమ క్రెడిట్ నే అనడం తో ఏపీలోని అధికార వైసీపీ సెల్ఫ్ డిఫెన్స్ లో పడినట్లయింది . పైగా ఏపీ మంత్రులు కనీసం స్టీల్ ప్లాంట్ ను కూడా కాపాడుకోలేక పోయారంటూ అనడం తో వైసీపీ ఒక్కసారిగా ఃఖీూ పై మండిపడింది . మరోవైపు సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ లాంటివారు కూడా కేంద్ర మంత్రి ప్రకటనను సమర్థిస్తూ మాట్లాడారు . అయితే వందల రోజుల నుండి దీక్షలు చేస్తున్న స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి మాత్రం కేంద్రమంత్రి వ్యాఖ్యలపై అనుమానాలు వ్యక్తం చేసింది . ఈలోపు వారిని వచ్చి తనను కలవాలని కేంద్రమంత్రి నుండి పిలుపు రావడం తో వారు ఏదో ఒక శుభవార్త వినకపోతామా అని విశాఖ లోని నోవాటెల్ కు వెళ్లారు . స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ రద్దు పై ఎంతో ఆశతో నోవాటెల్ కు వెళ్లిన ఉక్కుపరిరక్షణ సమితి కార్యకర్తలకు , వైసిపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లకు ఒక్కసారిగా ఆశాభంగం అయింది . తాను స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టించే మార్గాలపై దృష్టి పెట్టామని మాత్రమే చెప్పానని ప్రవేటీకరణ రద్దు అంశం తన పరిధి లోనిది కాదని స్పష్టం చేసారు . పైగా కేంద్ర సహాయ మంత్రినైన తాను కేబినెట్ తీసుకున్న నిర్ణయం పై ఎలా మాట్లాడుతానని కార్మిక నేతలకు తెలిపారు . కేవలం ఉద్యోగ ,కార్మిక సంఘాల అభిప్రాయాలను కేంద్ర పెద్దల దృష్టికి తీసుకు వెళతానని వారికి చెప్పారు . దీనితో ఒక్కసారిగా దిగాలుపడిన విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి నేతలు హోటల్ నుండి బయటకు వచ్చారు .నిజంగా స్టీల్ ప్లాంట్ పై రద్దు నిర్ణయం వెలువడుతుంది అనుకుని ఆ క్రెడిట్ లో తమ భాగం లేకపోతే ఎలా అని అనుకున్నారో ఏమో గానీ అటు వైసిపీ ,ఇటు బీజేపీ నేతలు నోవాటెల్ వద్దకు చేరుకున్నారు .చివరకు విషయం తెలిసి దాన్ని కవర్ చేసుకునే ప్రయత్నం చేసారు పార్టీ వైజాగ్ లో అడుగుపెట్టడం , స్టీల్ ప్లాంట్ కు ముడిసరుకు అందించే బిడ్డింగ్ లో తాము పాల్గొంటామని కెసిఆర్ అనడం ,సింగరేణి నుండి ప్రతినిధులు రావడం ఆ తెల్లారే కేంద్రమంత్రి విశాఖ వచ్చి ఇలా గందరగోళ ప్రకటనలు చేయడం చూస్తుంటే ఏదో పెద్ద వ్యూహమే రాజకీయంగా అమలు కాబోతుంది అంటున్నారు విశ్లేషకులు . మరి స్టీల్ ప్లాంట్ కేంద్రంగా జరుగుతున్న ఈ రాజకీయాల్లో లోగుట్టు ఏంటో ఆ పెరుమాళ్ళకే ఎరుక అంటున్నారు సామాన్యులు

## విశాఖపట్నం పోర్టులో ఘనంగా డా. బీఆర్ అంబేద్గర్ 132వ జయంతి వేడుకలు

విశాఖపట్నంభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను విశాఖపట్నం పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా అంబేద్గర్ జయంతిని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందులో భాగంగా కాన్వెంట్ కూడలి వద్ద నున్న అంబెద్గర్ విగ్రహానికి పూలమాలలు వేసి పోర్టు చైర్మన్, ఉన్నతాధికారులు ఉద్యోగులు, పోర్ట్ ఎస్సీ ఎస్టీ అధికారులు మరియు ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ టి.కె.రామచంద్రన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ దేశానికి చేసిన సేవను కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రపంచంలోనీ ఏ రాజ్యాంగం సరి తూగదని కితాబునిచ్చారు. ఈ ఏడాది అంబేద్గర్ జయంతిని అజాదిగా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నిర్వహించడం గర్వంగా ఉంది. అంబెద్గర్ ఆశయాలను ముందు తరాలకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అనంతరం పోర్టు పరిపాలనా విభాగంలోని బోర్డ్ రూంలో అంబెద్గర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి మరో మారు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పోర్టు ఎస్సీ ఎస్టీ అధికారులు సంక్షేమ సంఘం ఉద్యోగుల సంఘం సంయుక్తంగా నిర్వహించాయి.

# మొక్కలపై నిరంతర నిఘా



అనంతపురం, ఏప్రిల్ 13, వ్యవసాయంలో కాలక్రమేణా విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. ఒకప్పుడు రైతులు తమ పొలాల్లోనే నారు పోసుకునేవారు. అనంతరం మొక్క నాటుకుని సాగు చేసేవారు. ఈ క్రమంలో ఒక్కోసారి నాసిరకం విత్తనాలు విత్తడం, నారు పెంపకంలో చిన్న చిన్న పొరబాట్లు, సక్రమంగా యాజమాన్య పద్ధతులు పాటించకపపోవడం కారణంగా పంట నష్టపోయేవారు.ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయింది. ఇబ్బడిముబ్బడిగా నర్సరీలు పుట్టుకొచ్చాయి. రైతులు తమకు కావాల్సిన పంటకు సంబంధించి మొక్కలను నేరుగా నర్సరీల్లోనే కొనుగోలు చేసుకుంటున్నారు. ఈ విధానం ముందుగా పువ్వులు, పండ్లు, కూరగాయల పంటల్లో ప్రారంభమైంది. మలిదశలో వరి, చెరుకు తదితర పంటలకు కూడా వ్యాప్తి చెందింది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో భాగంగా నర్సరీలు ప్రారంభమయ్యాయి. కార్పొరేట్ కంపెనీలు సైతం తమ విత్తన వ్యాపారం అభివృద్ధి చేసుకునేందుకు నర్సరీలకు శ్రీకారం చుట్టాయి. ప్రస్తుతం దాదాపు అన్ని పంటలకు సంబంధించిన మొక్కలను నర్సరీల్లో పెంచుతున్నారు. వరి, చెరుకు, టమాట, వంగ, బీర ,కాకర, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, మామిడి, సపోటా, నిమ్మ, చీనీ, జామ, దానిమ్మతోపాటు అన్ని రకాల పువ్వుల మొక్కలను కూడా ఉత్పత్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించే నర్సరీలు విజయవంతంగా నడుస్తున్నాయి. ఒక్కోసారి ఈ నర్సరీలు సరఫరా చేసే మొక్కలు నాణ్యంగా లేకంటే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. నర్సరీ యజమాన్యాలు బాధ్యతాయుతంగా మొక్కలను పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. నాణ్యమైన విత్తనాలను సేకరించడం, వాటిని విత్తటం, మొలకెత్తించటం, మొక్కలను పొలంలో నాటే వరకు నిరంతరం పరిశీలించాలని స్పష్టం చేసింది. అన్నదాత నాసిరకం నారు కారణంగా నష్టపోకూడదని ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టంగా నిఘా పెట్టింది. ఉద్యానవన చట్టం? 2010 ప్రకారం నర్సరీలు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించింది. ఈ ప్రక్రియను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, డైరెక్టర్ ఆఫ్ హార్టీకల్చర్ విభాగం పర్యవేక్షిస్తోంది. నర్సరీ ఏర్పాటు చేసిన ప్రదేశం, దానికి సంబంధించిన లేఅవుట్ మ్యాప్, భూమి స్థితిగతులు, భూసార పరీక్షల రిపోర్టు డిజిటల్ ఫొటోలతో పాటు యజమాని ఆధార్ కార్డు వివరాలను పొందుపరుస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. అలాగే రైతులు ఏమాత్రం నష్టపోకుండా చూసే బాధ్యతను సైతం నర్సరీల యాజమాన్యంపైనే ఉంచుతున్నారు. ర్సరీల్లో మొక్కల సంరక్షణ పద్ధతులను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.విత్తనాల కొనుగోలు నుంచిమొక్కలను రైతులకు అప్పగించే వరకు సమగ్ర సుమాయిుుచారాన్ని సేకరిస్తోంది. ఒకవేళ రైతు నష్టపోతే నర్సరీల యాజమాన్యాలు, విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలే బాధ్యత వహించేలా సర్కారు చర్యలు చేపట్టింది. నర్సరీ రంగంలో దాదాపు 20 ఏళ్లుగా ఉన్నా. మరోవైపు వ్యవసాయం చేస్తున్నా. సాగుకు చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టర్ వైఎస్సార్ లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు వచ్చింది. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేస్తున్నాం. ఈ విధానం ద్వారా నర్సరీ యాజమాన్యాలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాయి. వ్యవసాయంలో నష్టపోకుండా ఉండాలంటే ముందు నాణ్యమైన మొక్కలను నాటుకోవాలి. రూ.లక్షలు వెచ్చించే రైతు విషయంలో నర్సరీలవారిపై ప్రభుత్వం బాధ్యత పెట్టడం మంచి నిర్ణయం. దీంతో రైతులకు న్యాయం జరుగుతుంది.

## నవభారత భాగ్య విధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

నందికొట్కూరు బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132వ, జయంతిని పురస్కరించుకొని, నందికొట్కూరు మండలం టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షుడు గంటెపోగుజాకర్, విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ అనే భావనకు రూపకల్పన చేసింది అంబేద్కర్, మొదటిసారిగా భారత్ అనే భావనను గుర్తించింది, రాజ్యాంగం లోనే భారత రాజ్యాంగం , ఆధునిక రాజ్యాంగా భారతదేశాన్ని అవతరింపజేసింది. ఆయన వెనుకబడిన వర్గాలకు, ఆరాధ్య దైవం, మొక్కవోని దీక్షితతో ఆయన నడిచిన బాట భావితరాలకు ఆదర్శనీయం ,స్ఫూర్తిదాయకం, సర్వ మానవ సమానత్వం, ధర్మ సంస్థాపనను, ప్రబోధించడానికి, కుల, మత ద్వేషాలనే, విపక్షాలను పెకలించి వేయడానికి నడుము కట్టిన మహనీయుడు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఎం. ఖల్లిలుల్లా బేగ్, సీఎం మా బేగ్ ,మైనార్టీ నాయకుడు డాక్టర్ గఫార్, చంద్రకంటి అనిల్ కుమార్ ,మరియు తెలుగుదేశం కార్యకర్తలు చంద్రకంటి పౌలు, ఎల్ల రాజు,గంటెపోగు ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా అంబేధ్కర్ జయంతి వేడుకలు

**పలువురు ప్రముఖుల ఘన నివాళి**

విశాఖపట్నం దళితుల ఆశాజ్యోతి,రాజ్యాంగం నిర్మాణ అంభేధ్కర్ 132 వ జయంతి సందర్భంగా విశాఖలో పలువురు ఘనంగా నివాళి అర్పించారు.ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద ఉన్న అంభేధ్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ విశ్వనాథం, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తో పాటు పలు రాజకీయ నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, దేశంలో అన్నీ సామాజిక వర్గాల అభ్యుదయం కోసం తన మేదస్సుతో రాజ్యాంగాన్ని సృష్టించి సమన్యాయం చేశారని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని, వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారని చెప్పారు.

## దేశం మరువలేని నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**అంబేద్కర్ జయంతి సందర్భంగా బద్వేల్ లో భారీ ర్యాలీ**

**పాల్గొన్న అధికారులు, నాయకులు**

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎప్పటికీ గుర్తిండి పోయే నేత**

**బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా**

బద్వేలు దేశం ఎప్పటికీ మరువలేని మరుపురాని నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు స్థానిక నెల్లూరు రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ 14-4-1893. లో జన్మించాడు. అంబేద్కర్ 197 మెట్రిక్ పరీక్ష పాసయ్యాడు. అప్పుడే అంబేద్కర్ కు రుమాబాయితో వివాహం జరిగింది. 1916లో లండన్ వెళ్లి ఆర్థిక రాజకీయ న్యాయ శాస్త్రాలు చదివి, బారిష్టరై 1918లో ఫీడన్ హోమ్ కళాశాలలో ప్రొఫెసర్ అయ్యాడు. భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన అంబేద్కర్, భారతమాత కన్నబిడ్డలలో సుప్రసిద్ధుడు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రజ్ఞ వైభవాలతో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహా మనిషి. గొప్ప మానవతావాది. మహోన్నత విద్యావేత్త. మేధావి. తాత్వికుడు. గొప్ప దేశభక్తుడు. ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ అవలోకించి భారతదేశమునకు అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన మహనీయుడు. దేశంలో అణగారిన షెడ్యూల్డ్ కేస్ట్, ట్రైబుల్వాక్కుల పోరాటంలో ముందుండి, వారి హక్కులకు భద్రత కల్పించిన విశిష్ట వ్యక్తి. ఈ యొక్క మహనీయుడు స్వతంత్ర భారతదేశనికి మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడు.×ఈరోజు రాజ్యాంగ రూపకర్త భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బద్వేల్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ,బద్వేల్ మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి ,బద్వేల్ అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు , పంచాయతీరాజ్ ఈ ఈ నాగరాజు గారు,వెంకటేశ్వర్లు ,నారాయణ ,కౌన్సిలర్లు, మహిళలు పాల్గొని మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.

# హూ కిల్డ్ బాబాయ్...

**అంతు చిక్కని ప్రశ్నేనా**

కడప, ఏప్రిల్ 14, వివేకా హత్య కేసు..ఎన్ని ట్విస్టులు, ఎన్ని మలుపులు.. ఇవన్నీ కూడా హత్య కేసు ఎప్పటికీ తేలకూడదన్న ఉద్దేశంతో ఒక ప్రణాళిక ప్రకారం రచించిన వ్యూహంలో భాగమేనన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమౌతున్నాయి. ఒక నేరం ఎప్పటికీ రుజువు కాకుండా చేయడం ఎలా అంటే వైఎస్ వివేకా హత్య కేసులో ఇప్పటికీ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు న్యాయస్థానాలను ఉపయోగించుకుంటున్న తీరును ఉదాహరణగా చూపవచ్చు. వంద మంది నేరస్థులు తప్పించుకున్నా ఫరవాలేదు ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు అంటారు. అయితే ఆ మాటకు అర్థం మాత్రం నేరస్థులెవరైనా తప్పించుకు పోవచ్చు అని మాత్రం కాదు. అయితే ఈ నాలుగేళ్ల కాలంలో వైఎస్ వివేకా హత్యకు మోటివ్ ఎమిటి? లబ్ధి పొందింది ఎవరు? వెనుక ఉన్న రాజకీయం ఏమిటి? అన్నది దాదాపుగా జనానికి అవగతమైపోయింది. నాలుగేళ్లనాడు వివేకా హత్య జరిగిన మరుక్షణం ఆయన గుండెపోటుతో మరణించారంటూ.. అప్పటి విపక్ష నాయకులు ఊరూవాడా ఏకమయ్యేలా ప్రచారం చేశారు. అలా ప్రచారం చేస్తున్న గంటల వ్యవధిలోనే వివేకా మరణానికి గుండెపోటు కారణం కాదు గొడ్డలి పోటన్నది వెల్లడైంది. అంటే గుండెపోటు ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేసి.. అప్పటి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి, ఆయన కుమారుడిపై ఆరోపణలు గుప్పించారు. నారాసుర రక్త చరిత్ర అంటూ గగ్గోలు పెట్టారు.మొత్తం మీద అప్పటి ఎన్నికలలో ఈ ప్రచారం ప్లస్ అయ్యింది. 2019 ఎన్నికలలో వైసీపీ విజయం సాధించి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టింది. అప్పటి వరకూ సొంత బాబాయ్ ను అత్యంత దారుణంగా, కిరాతకంగా హత్య చేశారు. ఈ హత్య కేసు విచారణ రాష్ట్ర పోలీసులతో కాదు, సీబీఐతో చేయించాలని డిమాండ్ చేసిన వారు.. అధికారం చేపట్టగానే సీబీఐ విచారణ అవసరం లేదంటూ ప్లేటు ఫిరాయించారు. జగన్ సీఎం అయిన తరువాత వివేకా హత్య కేసు దర్యాప్తు వేగం పుంజుకుంటుందని అంతా భావించారు. అయితే అందుకు భిన్నంగా కేసు దర్యాప్తు సాగింది.దీనితో తన తండ్రి హంతకులు ఎవరన్నది తేలాల్సిందే అంటూ వివేకా కుమార్తె సునీత్ న్యాయస్థానాలను ఆశ్రయించి సీబీఐ దర్యాప్తును సాధించుకున్నారు. దీంతో వివేకా హత్య కేసు దర్యాప్తు సవ్యంగా సాగడం ఆరంభమైంది. అంతే వెంటనే గతంలో తాము చేసిన నారాసుర రక్త చరిత్ర ఆరోపణలను పూర్తిగా మరిచిపోయిన వైసీపీ అగ్రనాయకత్వం ఆరోపణాస్త్రాలను వివేకా అల్లుడు అంటు కుమార్తె డాక్టర్ సునీత భర్తపై ఎక్కు పెట్టారు. అలాగే కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. బెదరించారు. కేసులు పెట్టారు. దీంతో ఏపీలో అయితే కేసు దర్యాప్తు సవ్యంగా జరగదని భావించిన డాక్టర్ సునీత మరోమారు సుప్రీంను ఆశ్రయించి కేసు దర్యాప్తును పొరుగు రాష్ట్రానికి బదలాయించేలా ఉత్తర్వలు సాధించారు. అంతే వెంటనే వైఎస్ వివేకా రెండో పెళ్లి అంటూ మరో ప్రచారం తెరపైకి తెచ్చారు. కేసు తెలంగాణకు మారిన తరువాత దర్యాప్తు వేగం పుంజుకుంది. తీగ లాగి డొంక వద్దకు వచ్చేసింది. వివేకా హత్య కేసులో సూత్రధారులు, పాత్ర ధారులు ఎవరన్నది ఇహనో ఇప్పుడో వెల్లడి కావడం ఖాయమన్న భావన అందరిలోనూ నెలకొంది. ఆ దశలో అప్పటి వరకూ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న రాం సింగ్ ను తొలగించారు. దీని వెనుక ముఖ్యమంత్రి జగన్ హస్తిన పర్యటన మర్మం ఏదో ఉందన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. సరే అదలా ఉంటే ఇప్పుడు తాజాగా వివేకా క్యారక్టర్ ను అశాసినేట్ చేసేలా మరో కథనం బయటకు వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడైన సునీల్ యాదవ్ తల్లిని వివేకా లైంగిక వేధింపులకు గురి చేయడంతో ఆగ్రహించి సునీల్ యాదవే వివేకాను గొడ్డలి పోటుతో హత్య చేశారని మరో కథనాన్ని బయటకు తెచ్చారు.నారాసుర రక్త చరిత్ర, వివేకా రెండో పెళ్లి, ఆస్తి కోసం అల్లుడే ఈ హత్య చేశాడు వంటి వన్నీ వెనక్కు నెట్టి ఇప్పుడు వివేకా లైంగిక వేధింపుల కారణంగానే హత్యకు గురయ్యాడంటే కొత్త వాదనను తెరమీదకు తెచ్చారు. ముందు ముందు మరెన్ని వాదనలు తెరమీదకు వస్తాయో అన్న అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అసలింతకీ హూకిల్డ్ బాబాయ్ అన్న ప్రశ్నకు ఎప్పటికైనా సమాధానం దొరుకుతుందా అంటే ఏమీ చెప్పలేని పరిస్థితి. అసలు వివేకా హత్య కేసులో సూత్రధారులు, పాత్రధారుల గుట్టు బయటకు వస్తుందా? అంటే ఏమో అన్న సమాధానమే వస్తోంది.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలే జగనన్నను ఆశీర్వదిస్థాయి

**వైసీపీ నాయకులు గురునాథ్ రెడ్డి**

బాపూరం, దొమ్మాల దిన్నే గ్రామాల్లో ఇంటింటా మా నమ్మకం నువ్వే జగన్ కౌతాళం వలంటీర్లకు, సచివాలయ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లే సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు జగనన్న సారథ్యంలో వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతిఒక్కరికివివరించాలని బాపూరం వైసిపి యువ నాయకులు గురునాథ్ రెడ్డి తెలియజేశారు. వలంటీర్లు, గృహసారథులు ప్రజల అవసరాలు తీర్చే బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. శుక్రవారము మండల పరిధిలో దొమ్మల దీన్నే గ్రామల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమలు ఇంటింటి ప్రచారంలో గ్రామ వైకాపా నాయకులు కలిసి ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వంలో అందుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా లబ్దిపొందిన వారితో గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో మీకు ఏలాంటి ఆంక్షలు లేకుండా సంక్షేమపథకాలు అందుతున్నాయా అని అడుగగా మాకు జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి పథకం నేరుగా అందుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గ మనమంతా ఎమ్మెల్యే నాగిరెడ్డి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. జగనన్నే మా భవిష్యత్తు సిక్కర్లను లబ్దిదారులు అనుమతితో వారి ఇళ్లకు, సెల్ఫోన్లకు ఆయన అతికించారు. ఈ కార్యక్రమంలో , రాఘవ రెడ్డి, శ్రీనివాస రెడీ, జయపల్ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మేధావి మన అంబేద్కర్

కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 14 విభారేన్యూస్ :- ఎం సుధాకర్ బాబు విశ్వ (ప్రపంచ) మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు ఎం సుధాకర్ బాబు అభిప్రాయపడ్డారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన సేవలను కొనియాడారు. సుధాకర్ బాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రపంచ దేశాల రాజ్యాంగాలను వడబోసి భారత రాజ్యాంగాన్ని నిర్మించారని ఆయన న్యాయవాద, ఆర్థిక, రాజకీయ సంఘ సంస్కర్తగా అంటరానితనం నిర్మూలనకు పాటు పడ్డారని మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. ముందుగా స్థానిక పాత బస్టాండు నందలి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, డిసిసి ప్రధాన కార్యదర్శి కె సత్య నారాయణ గుప్త, ఐ న్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, పత్తికొండ ఇంచార్జ్ బి క్రాంతి నాయుడు, మంత్రాలయం ఇన్చార్జ్ కె బాబురావు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న, సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా హుస్సేన్ నగర సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎస్ ప్రమీల బీసీ సెల్ చైర్మన్ మద్దిలేటి, ఎస్సీ సెల్ సిటీ అధ్యక్షులు డబ్ల్యూ సత్యరాజు డాక్టర్ సెల్ చైర్మన్ అమరేంద్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం శివానంద్ వెంకట స్వామి సాంబశివుడు వశి బాషా బీటీ స్వామి దూద్ పీరా దేవదాసు ఐ ఎన్ టి యు సి నాయకులు ఆనందం ఆశీర్వాదం జేమ్స్ మద్దిలేటి మహిళా కాంగ్రెస్ ఎస్ సారమ్మ కేవి లక్ష్మి ఎల్లమ్మ కరుణమ్మ మొదలైన వారు పాల్గొన్నారు.

# 22 వార్డు సచివాలయం లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నంద్యాల మా ప్రతినిధి 14--4-2023-(విభారె న్యూస్) నంద్యాల పట్టణంలోగల రైతునగరం 22 వార్డు సచివాలయం యందు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను వార్డు కౌన్సిలర్ చంద్ర శేఖర్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. సిబ్బందితో కలిసి పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . వారు మాట్లాడుతూ దేశ రాజకీయ. ఆర్థిక. ఆధ్యాత్మిక. తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు అడ్మిన్ హేమంత్. ఎడ్యుకేషన్ సెక్రటరీ నాగేశ్వరరెడ్డి. హెల్త్ సెక్రటరీ. సురేష్. వర్కు ఇన్ స్పెక్టర్ జి. ఇమ్మాను యేలు. ఆపరేటర్ జి. ప్రసాద్. వర్మ. వీర భద్రుడు. తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన బద్వేలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు

**అగ్నిమాపక సిబ్బంది సేవలు మరువలేనివి**

బద్వేలు అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎం వి ఐ శేఖర్ రావు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఎం వి ఐ అగ్నిమాపకవారోత్సవాలలో శేఖర్ రావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు భయాందోళన గురికాకుండా వెంటనే 101కు అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేసి సమాచారం ఇస్తే వారు వెంటనే ప్రమాదాలను అరికట్టే విధంగా వారు కృషి చేస్తారన్నారు, అనంతరం అగ్ని ప్రమాదాల పట్ల పలువురికి వారు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించుకోవాలో ప్రమాదాలపై వివరించారు, ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయం ఇంచార్జ్ ఎస్ఐ కె, వెంకటసుబ్బయ్య ఎల్ ఎఫ్ లు నారాయణరెడ్డి,రాజేంద్రకుమార్, డిఓపి సిద్దయ్య, ఎఫ్ఎం గురవయ్య, మల్లికార్జునరెడ్డి, నాయక్, జిలాని, పుల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు

# డా. అంబేద్కర్ కు సీఎంజగన్ నివాళులు

తాడేపల్లి బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్.. దేశం గర్వించదగ్గ మేధావి అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన కు నివాళులర్పించారు. సీఎం మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అంటూ ప్రశంసలు కురిపించారు . న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి.. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత అని అభివర్ణించారు.. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం.. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారతలో చారిత్రక అడుగులు ముందుకేశాం.. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అంటూ ట్వీట్ చేశారు.

# హక్కులను కాపాడుకుందాం... ప్రమాదంలో రాజ్యాంగం... రాయలసీమ శకుంత





కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 14 విభారే న్యూస్ భారత రాజ్యాంగ నిర్మాత, దళిత,బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బిఆర్ అంబేద్కర్ ప్రసాధించిన రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన బాధ్యత అణగారిన వర్గాలతోపాటు, ప్రతి ఒక్కరిపైన ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ మహిళా సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు,వలీ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్,వైఎస్ ఆర్ సి పి కర్నూలు నగర నాయకురాలు రాయలసీమ శకుంతల అన్నారు.డా బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం రాయలసీమ మహిళా సంఘ్ ఆధ్వర్యంలో రాయలసీమ శకుంతల . అశోక్ నగర్ వద్ద వున్న నిరాశ్రయ వసతి గృహంలో శకుంతల నాయకత్వంలో డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళిత, అణగారిన వర్గాలు, బడుగు, బలహీన వర్గాలు, లబ్ది చేకూరేలని, సంక్షేమ ఫలాలు అందరికి అందాలని, ఆర్థిక అసమానతలు పోవాలని తదితర అంశాలు పొందుపరుస్తూ ఆయన రచించిన రాజ్యాంగానికి నేటి పాలకులు తూట్లు పడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులకు విలువ లేకుండా పాలక వర్గాలు వ్యవహరిస్తున్న తీరు భాధ కలిగిస్తుందాన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి అంబేద్కర్ ప్రజలకు అందించిన హక్కుల కోసం పోరాడాలని అప్పుడే రాజ్యాంగం ప్రసాధించిన హక్కులు కాపాడుకోగలమని ఆమె పిలుపునిచ్చారు.నివాళ్లు అర్పించిన వారిలో ,కేర్ టెకర్ లతాశ్రీ మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా 132 వ జయంతి వేడుకలు

నంద్యాల మా ప్రతినిధి 14-4-2023-(విభారె న్యూస్) నంద్యాల పట్టణంలో బొమ్మల సత్రం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామాన్ , జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డి ,నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారితలో చారిత్రక అడుగులు ముందుకేశాం. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. అనంతరం వారు కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆర్ ఏ ఆర్ ఎస్ మీటింగ్ హాల్ నందు కేక్ కట్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా ,రాష్ట్ర దృశ్యకతల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర అప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, మున్సిపల్ కౌన్సిలర్లు వైసిపి నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు



నంద్యాల మా ప్రతినిధి , ఏప్రిల్ 14: (విభారె న్యూస్) అట్టడుగు అణగారిన వర్గాలు, దళితులు, కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసి రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతోత్సవ కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా వివిధ సంఘాల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితో పాటు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిటికెల సలోమి, జీవన్ రాజు, మమతా రెడ్డి, వివిధ సంఘాల నాయకులు బాలానాయక్, రమేష్ నాయక్, సాయిరాం రెడ్డి, ఎమ్మార్పీఎస్ సభ్యులు శామ్యూల్, కోలా కల్యాణ్, గుంతాల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ ప్ర పంచంలో ఎక్కడాలేని విధంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన చూపిన బాటలో నడవాలన్నారు. గొప్ప నాయకుడిగా, ఆర్థిక, రాజకీయ, సామాజిక సంస్కర్తగా గుర్తింపు పొంది భారతీయ గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోకుండా ఆర్థిక సాధికారతకు మార్గం సుగమమం చేశారన్నారు.×భారత దేశ రాజ్యాంగ నిర్మాణం కోసం అవిరళ కృషి చేసిన బాబాసాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశలో పయనించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పేదలు, బడుగు, బలహీన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల

**---నివాళులర్పించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు స్థానిక ఎమ్మెల్యే**

**జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్**

అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు.స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఒక అంబేద్కర్ 500 మంది మేధావులతో సమానమన్నారు. ఆయన కొందరి వాడు కాదని అందరి వాడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి పిల్లల చదువు మీద పైనే ఆధారపడి వుందని ఇందుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారితలో చారిత్రక అడుగులు వేయాలని సియం సూచించారన్నారు.అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు కేక్ కట్ చేసి సమావేశానికి హాజరైన ఆహుతులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, రాష్ట్ర అప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లాలోని వివిధ దళిత సంఘ నాయకులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు

విజయవాడ టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన నేపథ్యంలో హనుమాన్ జంక్షన్ వద్ద ఫ్లెక్సీలు కలకలం రేపాయి. గన్నవరం నియోజకవర్గంలో కీలక సమస్యలను ఎత్తిచూపుతూ, చంద్రబాబుని విమర్శిస్తూ ఫ్లెక్సీలు కనిపించాయి.డెల్టా షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం. మల్లవల్లి ఏపీఐఐసీ, గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములు తీసుకుని అర్హులైన వారికి పరిహారం ఇవ్వకుండా మోసం. విజయవాడ ఇన్నర్ రింగురోడ్డు నిర్మాణంలో ఓ రౌడీ షీటరు హోటల్ కూల్చకుండా సపోర్ట్ చేయడం. రామవరప్పాడు కాల్వగట్లపై పేదల ఇళ్ళు కూల్చడం . హుదూద్ బాధితుల సాయం కోసం 50 లక్షలు విరాళంగా సేకరించి లోకేష్ కు ఇస్తే మాయం. పోలవరం కాల్వ, బ్రహ్మయ్య లింగం చెరువు అభివృద్ధి అంటూ మంత్రితో మట్టి దోపిడీ. లక్ష ఇళ్ళ పట్టాలంటూ పేదలకు స్థలాలు ఇవ్వకుండా మోసం. స్వాగతం పలకాల అంటూ నిలదీస్తూ చంద్రబాబు వచ్చే దారిలో పలుచోట్ల ఫ్లెక్సీలు వెలిసాయి. ఇదేమిఖర్మ చంద్రబాబు, బైబై బాబూ అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు...

# డీఎస్ హాజీ మహమ్మద్ అరిఫ్ అండ్ సన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు...



నంద్యాల మా ప్రతినిధి 14--4-2023.(విభారె న్యూస్) నంద్యాల పట్టణంలోని నడిగడ్డలో డీఎస్ హాజీ మహమ్మద్ అరిఫ్ అండ్ సన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా 500 ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోపా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు రాష్ట్ర ముస్లిం మైనారిటీ సలహాదారుడు డి ఎస్ హబీబుల్లా చేతుల మీదుగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూడీఎస్ హాజీ మహమ్మద్ అరిఫ్ అండ్ సన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా రంజాన్ తోఫా 500 కిట్లను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. వారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆ అల్లా ను కోరారు.

# రాజకీయంలో క్రమశిక్షణ ఎంత అవసరమో ఓపిక అంతే అవసరం

**సీనియర్ అడ్వకేట్ పురుషోత్తం రెడ్డి**

కౌతాళం రాజకీయంలో క్రమశిక్షణ ఎంత అవసరమో ఓపిక కూడా అంతే అవసరమని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని అలా పాటించని వ్యక్తులు పార్టీ నుంచి పక్కకు పోవచ్చని సీనియర్ అడ్వకేట్ మరియు బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నబి అధ్యక్షతన ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ఎల్లవేళలా సహాసాకారులు అందిస్తుందని మీకు ఏదైనా సమస్యలు కష్టం వచ్చినా పార్టీ కార్యాలయం లో చెప్పుకోవచ్చని నీవెంట మేము ఎల్లప్పుడూ ఉంటామని హామీ ఇచ్చారు. మరియు మాబు ,బిసి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలు తాము ఇచ్చినట్టుగా ప్రచారం, ఇంటింటికి స్టిక్కర్లు అంటించుకోవడం తప్ప అభివృద్ధి ఒరిగిందేమీ లేదని జగన్మోహన్ రెడ్డిని దుయ్యబడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాముడు, మౌల, నాగప్ప ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్**

కోరుట్ల, వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ కొనియాడారు..శుక్రవారం పట్టణంలోని నందిచౌరస్తా ప్రయాణ ప్రాంగణం వద్ద గుడ్ల ఎర్రన్న జ్ఞాపకార్థం కుమారుడు బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ అయాజ్ ప్రారంభించారు. తన తండ్రి మరణించి 25 సంవత్సరాలు పూర్తి అయినందున అతని ,జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు తోపాటు ప్రజాసేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని గుడ్ల మనోహర్ తెలిపారు..ఆనంతరంఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మండుతున్న ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. కూల్ డ్రింక్స్ తాగి ఆరోగ్యం పాడు చేసుకునే బదులు చలివేంద్రం ద్వారా మంచి నీటిని త్రాగడం ఉత్తమమని కమిషనర్ తెలిపారు..సామాజిక సేవ కార్యక్రమాలకు అందరూ ముందుకు రావాలని , చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన గుడ్ల మనోహర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్,చింతామణి ప్రభు,యూత్ అధ్యక్ష కార్యదర్శులు జాల వినోద్,పుప్పాలనాగరాజు,ఉపాధ్యక్షులు బలిజ శివ,మైనారిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి అతీక్,ఎండి అర్బాజ్, ఇక్బాల్ , ఆటో షఫీ, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వ కుట్రలు పన్నుతోంది

**చలసాని శ్రీనివాస్**

విశాఖపట్నం విశాఖ ఉక్కును తుక్కు తుక్కు చేయాలని కేంద్రం ఆలోచన అని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించిన పరిశ్రమ ఇది అని.. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు.విజయ్ సాయి రెడ్డి ఏమైయ్యా రు? స్టీల్ ప్లాంట్ కోసం ఇప్పుడు ఎందు కు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

మెడలు వంచుతామన్న జగన్ ఎందు కు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని నిలదీ శారు. రాష్ట్రం ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. 35 ఎంపీలు ఉన్నా.. పార్లమెంట్లో ప్రస్తా వించడం లేదని ఆయన మండిపడ్డా రు.రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజే పీకి కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా మాట్లాడడం అంటే.. ఏపీకి అన్యాయం చేసినట్టే అని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్ లో అన్యాయం జరుగుతున్నా ఎవరూ స్పందించడం లేదని చలసాని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190